విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 30, డిసెంబర్ 2025

కెఎస్ఎన్ డిగ్రీ కళాశాల పీడీని తక్షణమే సస్పెండ్ చేయాలి..

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: కె.ఎస్.ఎన్ కళాశాల పీడీని సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థినీయులను భయభ్రాంతులకు గురి చేస్తూ తన అనుకూలమైన వారికి స్పోర్ట్స్‌లో అవకాశం కల్పిస్తానంటూ బహిరంగంగానే మాట్లాడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సోమవారం కె.ఎస్ఎన్ డిగ్రీ కళాశాల పిడి తీరుకు నిరసనగా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేసు, వినోద్ బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు విజయ్ ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నాయకులు సాయి, ఉస్మాన్,రాజు, కుమార్, కార్తీక్ పాల్గొన్నారు.

ఆలయ భూముల దోపిడీకి అధికారులే కాపలాదారులా..?

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దేవాలయ భూములు బడాబాబుల చేతిలో దోపిడీకి గురవుతున్నా వాటిని కాపాడాల్సిన దేవాదాయ, రెవెన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని సీపీఐ రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున, సుల్తాన్, సహాయ కార్యదర్శి గోసీరా, రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి ఆరోపించారు. మండలంలోని దేవగిరి క్రాస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని ఉదేహాళ్, లింగదహాళ, కృష్ణపురం తదితర గ్రామాల్లో దేవాలయాలకు చెందిన భూములను పెద్దపెద్ద భూస్వాములు సాగుచేస్తున్నారని వారికి రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు సహకారిస్తున్నారని మండిపడ్డారు. అధికారులకు ఫిర్యాదు చేసిన ప్రతిసారి పొంతనలేని సమాధానాలు చెప్పడమే తప్ప ఒక్క ఎకరం కూడా స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవన్నారు. భూముల్లో అక్రమంగా సాగు చేస్తున్న వారితో అధికారులు సన్నిహితంగా ఉండటమే ఈ దోపిడీకి కారణమని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన అన్యాక్రాంతాలను కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్ల అవుతున్నా పరిష్కరించకపోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే విచారణ జరిపి దేవాలయ భూములను ప్రభుత్వ అధీనంలోకి తీసుకురాకపోతే మండలవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ృతం చేస్తామని వారు హెచ్చరించారు.

ఉపాధి కొత్త చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : మహాత్మ గాంధీ పేరుతో వున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి జి రామ్ జి పేరుతో తెచ్చిన ఉపాధి కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేయకుంటే తీవ్ర రూపంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వ్యకాసం జిల్లా కార్యదర్శి కేశవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సిపిఐ ఆఫీసులో ఆ సంఘం కరపత్రం విడుదల చేసి మాట్లాడుతూ ఈ నెల 10న వ్యకాసం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కర్నూలులో రాష్ట్ర సదస్సును ఏర్పాటు చేసి ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలనే అంశంపై చర్చ జరుగుతుందని వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ మిషన్ అజీవిక గ్రామీణ్ "అనే కొత్త బిల్లును రద్దు చేసే ఉద్యమ కార్యాచరణపై చర్చిస్తామ న్నారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షులు టీ.రంగయ్య. జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి.పెదయ్య. ఉపాధ్యాక్షులు పెరుగు సంగప్ప. తిమ్మ రాయుడు, సూర్యనారాయణ, నాగేంద్ర, చాపలు రామాంజి, బాలస్వామి పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్ఐ

విశాలాంధ్ర-నార్పల : కొత్త సంవత్సరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ సాగర్ పేర్కొన్నారు.వీలైనంత వరకు ప్రజలు తమ ఇళ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కల్గించే విధంగా రోడ్లపై కేకులు కట్ చేస్తూ, డిజెలు, భారీ శబ్దాలు వచ్చే బాక్సులు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మండల ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ప్రజలందరు నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

హద్దు మీరితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని సబ్ ఇన్‌స్పెక్టర్ గురుప్రసాద్ రెడ్డి కోరారు. వేడుకల పేరుతో అతిగా ప్రవర్తించినా, నిబంధనలు ఉల్లంఘించినా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేస్తామని, పట్టుబడితే భారీ జరిమానాతో పాటు వాహనాల సీజ్, జైలు శిక్ష తప్పదన్నారు. అనుమతి లేకుండా డిజె (డిజే) సౌండ్ సిస్టమ్స్ వాడరాదని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

స్మశాన వాటికలు మంజూరు చేయండి

విశాలాంధ్ర-శెట్టూరు : మండల వ్యాప్తంగా దళితులకు స్మశాన వాటికలు ఏర్పాటు చేయడంతో పాటు దళిత కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వర్గం తాలూకా అధికార ప్రతినిధి అనుపల్లి రామన్న తాహసిల్దార్ ఈశ్వరమ్మకి సోమవారం నిర్వహించిన స్పందనలో వినతిపత్రం అందజేశారు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతుందా దళితులు చనిపోతే పూడ్చుకోవడానికి కొన్ని గ్రామాల్లో ఇబ్బంది గురవుతున్నామని తెలిపారు. ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని విన్నవించుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మనోజ్, శ్రీకాంత్, జనార్ధన్ పాల్గొన్నారు.

కళాశాల వేళకు బస్సులు నడపండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల కేంద్రాంలో ఉన్న జూనియర్ కళాశాలకు సమయానికి వేళ్లేందుకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మునివేలుకు సీఐటీయు నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఆర్టీసీ బస్సులు సమయానికి రావడం లేదని దీంతో చదువుకు ఇబ్బందులు కలుగుతుందని.. బస్సులు సకాలంలో రాకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సీఐటీయు నాయకులు ఓబులేసు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సచివాలయాల ముందు ధర్నాలు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : పలు సచివాలయాల వద్ద స్థానిక సమస్యలపై సీపీఐ అనంతపురం రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి వినతిపత్రాలు సమర్పించారు. మన్నెలా గ్రామ శాఖలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ సచివాలయ కార్యదర్శికి స్థానిక సమస్యలు వివరించారు. పేరుకుపోయిన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఈ ఆందోళన ఆగదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలం చెందిందని ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అర్పజెప్పే వాటికి మొగ్గు చూపడం సిగ్గు చేటన్నారు. మహాత్మా జాతీయ ఉపాధి పథకాన్ని వామపక్షాలు 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి అమలు చేస్తే వాటిని మోడీ దాన్ని నిర్వీర్యం చేసిందని దీన్ని ప్రజలు ముక్త కంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రీయ స్థాయిలో పర్యటించి రైతులను ఆదుకోవాల న్నారు. గ్రామంలో కొత్త పింఛన్లు మంజూరు చేయడంతో పాటు రేషన్ బియ్యం తూకాల తగ్గకుండా సక్రమంగా ఇచ్చేలా అధికారులు పర్యేక్షించాలని, ఇంటి జాగా లేని నిరుపేదలకు పట్టాలు మంజూరు చేసి పక్క గృహాలు నిర్మించాలని డిమాండు చేశారు. రాచానపల్లి సచివాల యంలో రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్, సదాశివ కాలనీ, ధర్మ బిక్షం కాలనీ, నీలం రాజశేఖర్‌రెడ్డి కాలనీ, అక్కంపల్లి పంచాయతీ సచివాల యాల ముందు ధర్నా నిర్వహించాచారు. అనంతపురం రూరల్ మండల కార్యదర్శి జి.నరేష్ నాయకత్వం వహించగా ఇంద్రజిత్తు గుప్తానగర్, వి.కె.నగర్,కక్కలపల్లి కాలనీ సచివాలయా లలో కార్యదర్శులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పోతులయ్య, రూరల్ మండల సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, పూలకుంట సచివాలయంలో రైతు సంఘం జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి వన్నారెడ్డి, ఆకుతోటపల్లి సచివాలయంలో పద్మావతి, ఓబులేసు, ధనుంజయ, శారద, శ్రీకాంత్, రాము, రెడ్డప్ప,నారా యణ స్వామి, రాజు, మహేష్, నరసింహులు, మనీల వెంకట్రాముడు,సూరి, అజయ్, ఓబులేసు, కుల్లాయప్ప, అక్కులప్ప, యుగంధర్, గోవిందు వేణు, సుబ్బరాయుడు, నాగభూషణం, వెంకటేశులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.చెన్నరాయుడు..

రైతులు కష్టాలు తెలుసుకుంటున్న చెన్నారాయుడు

విశాలాంధ్ర-ఉరవకొండ : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి బి.చెన్న రాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో కంది పంటను నూర్పిడి చేసి అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నా రైతులను ఆయన కలిసి కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చెన్నరాయుడు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఈ సంవత్సరం అత్యధికంగా 1.35 లక్షల హెక్టార్లలో రైతులు కంది పంటను సాగు చేశారని తెలిపారు. పంట దిగుబడులు చేతికి అందిన తర్వాత కొనుగోలుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో తక్కువ ధరకే దళారులకు రైతులు విక్రయిస్తున్నారన్నారని తెలిపారు. కంది పంటను క్వింటాల్ 8 వేల రూపాయలకు జనవరి 15 తర్వాత కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. 95 శాతం మంది రైతులు కంది పంటను నూర్పిడి చేసి అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నారని. అయితే ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పేరుతో కాలయాపన చేయడం సబబు కాదన్నారు. ఉరవకొండ, వజ్రకరూరు విడపనకల్లు మండలాల్లో రైతులు విపరీతమైన చలిలో కంది పంటను పొలాల్లో నిల్వ చేశారని మరి కొంతమంది రైతులు తక్కువ ధరకే మధ్య దళారీలకు కంది పంటను విక్రయించి నష్టపోతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం మంది రైతులు అమ్ముకున్న తర్వాత కొనుగోలు చేయా లన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. రైతుల పట్ల ప్రభుత్వానికి నిజంగా ప్రేమ ఉంటే ఏమాత్రం జాప్యం లేకుండా తక్షణమే కొనుగోలు కేంద్రాలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి నిబంధనలు పెట్టకుండా క్వింటాల్ రూ,8 వేల రూపాయలకు కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన తర్వాత కూడా జాప్యం జరగకుండా తక్షణమే రైతులు అకౌంట్‌లోకి డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హాస్పిటల్ కార్మికులకు బకాయి వేతనాలు విడుదల చేయాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : ప్రభుత్వ హాస్పిటల్లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో, నర్సింగ్ కళాశాలలో పనిచేసే శానిటేషన్ కార్మికులకు తక్షణమే పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు విడుదల చేయాలని అనంతపురం జిల్లా కలెక్టరుకి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మూడు నెలలు గడుస్తున్న వేతనాలు ఇవ్వకపోతే ఏ విధంగా కుటుంబ పోసిన చేయాలి, ఏమి తినాలని కార్మికులు లబోధిపమంటూ బోరున ఏడుస్తున్న పరిస్థితి, అక్కడున్న సూపర్డెంట్ ప్రిన్సిపాల్ కాలక్షేపం చేస్తున్నారు. ఇంతవరకు కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వలేని పరిస్థితి, కార్మికులతో పని చేయించు కుంటున్న అధికారులు, జీతాలు అడిగితే పట్టించుకునే నాథుడే లేడన్నాడు. అలాగే ఈఎస్ఐ, ఈపీఎఫ్ సక్రమంగా చెల్లించాలి. గతంలో 50 ఏళ్ల వయసున్న వారిని తీసేస్తామని కాంట్రాక్టర్లు బెదిరించడం సరైంది కాదన్నారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే సమ్మెలోకి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు జి.చిరంజీవి, మెడికల్ యూనియన్ నగర కార్యదర్శి వెంకటేష్, ప్రశాంత్, పెద్దన్న, మంజుల, లక్ష్మీదేవి, భార్గవి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

మేలు జాతి పశుపోషణపై అవగాహన కల్పించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: పాడి రైతులకు అధిక పాల ఉత్పత్తి, మేలు జాతి పశుపోషణపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో "అనంత పాలధార" అను పేరుతో రూపొందించిన కరపత్రికలు, గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ... పాడి రైతులకు అధిక పాల ఉత్పత్తి పట్ల, మేలు జాతి పశుపోషణ పైన అవగాహన కల్పించే విధంగా అనంతపురం జిల్లా స్థాయి పాల పోటీలను ఆకుతోటపల్లి గ్రామంలో జనవరి 7, 8 తారీఖుల్లో నిర్వహించనున్నారన్నారు. 9న బహుమతి ప్రదానం, ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, మేలు జాతి దూడలు ప్రదర్శన నిర్వహించనున్నారన్నారు. అధిక పాల దిగుబడి ఉండి పోటీలో పాల్గొనదలచిన పశుపోషకులు తమ సమీప రైతు సేవా కేంద్రంలోకానీ, పశు వైద్య కేంద్రాల్లో కానీ సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.పి.ప్రేమ్ చంద్, ఉప సంచాలకులు డా.వై.రమేష్‌రెడ్డి, సహాయ సంచాలకులు డా.ఎ.రత్నకుమార్, డా.వి.రామచంద్రరెడ్డి, డా.కే.యల్.శ్రీలక్ష్మి, పశు వైద్యాధికారి డా.ఎ.గోల్డ్ స్మన్ పాల్గొన్నారు.

బిటెక్ విద్యార్థి ఆత్మహత్య..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : అల్లారుముద్దుగా పెంచుకున్న ఒక్కగానొక్క కుమారుడు ఇక లేడన్న నిజం తల్లిదండ్రుల గుండెలను చీల్చేసింది. కంబదూరు మండలం కర్తనపర్తి పంచాయతీ గూళ్యం గ్రామానికి చెందిన కమ్మ గోవిందు, సునీత దంపతుల కుమారుడు చరణ్(19) సోమవారం ఉదయం పొలంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన గ్రామాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. తల్లిదండ్రులకు ఇద్దరు కుమార్తెలు, ఒక్క కుమారుడు .. ఆ కుటుంబం ఆశలన్నీ చరణ్‌పైనే. అనంతపురంలోని పీవీకే కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ చదువులో చురుకుగా, స్నేహశీలిగా ఉండేవాడు. భవిష్యత్తుపై ఎన్నో కలలు కంటూ ముందుకెళ్తున్న యువకుడు. ఇటీవల గ్రామంలో సుబ్రమణ్యస్వామి పండుగ సందర్భంగా ఇంటిల్లిపాదీ కలిసి సంతోషంగా గడిపారు. పండుగ సందడి మధ్య క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొని విజేతగా నిలిచి మిత్రులతో ఆనందం పంచుకున్నాడు. కాగా అకస్మాత్తుగా ఆత్మహత్య చేసుకోవడం అందరినీ షాక్‌కు గురిచేసింది. క్షణికావేశంలోనే జీవితానికి ముగింపు పెట్టుకున్నాడా? అన్న ప్రశ్నలకు సమాధానాలు లేవు. సంఘటన స్థలానికి చేరుకున్న తల్లిదండ్రులు, కన్నీరుమున్నీరై కుమారుడి శరీరాన్ని చూసి బోరున విలపించడం అక్కడున్న వారిని కంటతడి పెట్టించాయి. కంబదూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్షరాక్షరం అభ్యుదయ ధ్యేయంగా ముందుకు వెళ్తున్న విశాలాంధ్ర..

విశాలాంధ్ర-అనంతపురం: స్వాతంత్ర్య ఉద్యమంలోనూ కష్టజీవులు, రైతాంగం అభ్యున్నతి కోసమే అక్షరాక్షరం అభ్యుదయంతో విశాల హృదయంతో విశాలాంధ్ర ముందుకు వెళుతుందని అక్బర్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఎండి అవార్డుల గ్రహీత, ప్రముఖ డాక్టర్ అక్బర్ సాబ్ పేర్కొన్నారు. సోమవారం ఆసుపత్రి ఆవరణలో 2026 నూతన సంవత్సర విశాలాంధ్ర క్యాలెండర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అక్బర్ సాబ్ మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక 74 వసంతాలు పూర్తీ చేసుకొని నాటి నుండి నేటివరకు కష్ట నష్టాలు ఎదురైనా తన పంథా మారకుండా సమ సమాజ పక్షాన నిలబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఆరిఫ్, జాన్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్, డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమార్, వ్యవసాయాధికారి అన్వేష్ కుమార్ నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి శంకర్, ఆధ్వర్యంలో సోమవారం విశాలాంధ్ర జాతీయ దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంపీడీవో భాస్కర్, ఏవో అన్వేష్‌కుమార్‌లు మాట్లాడుతూ, విశాలాంధ్ర జాతీయదినపత్రిక నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తోందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన గళం విప్పుతోందన్నారు. విశాలాంధ్ర జాతీయ దినపత్రిక దినదినాభివృద్ధి చెంది విశాలమైన ప్రాంతాలకు విస్తరించాలన్నారు. ఏపీవో భాగ్యలక్ష్మి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, జూ.అసిస్టెంట్ అక్బర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత అభివృద్ధి పథంలో యాడికి

ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలో "మన యాడికి పరిశుభ్రత - మనందరి బాధ్యత" కార్యక్రమంలో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి యాడికి పాల్గొని విస్తృతస్థాయిలో శుభ్రత పలు అభివృద్ధి భూమి పూజ కార్యక్రమాలకు సోమవారం శ్రీకారం చుట్టారు. ప్రధాన వీధులు, కాలనీల్లో జేసీబీలు, ట్రాక్టర్లు, డోజర్లు వంటి భారీ యంత్రాలను వినియోగించి చెత్తను పూర్తిస్థాయిలో క్లియర్ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది నారాయణ, టిడిపి నాయకులు, రుద్రమ నాయుడు బీసీ సెల్ మండల అధ్యక్షుడు తిరపురం నీలకంఠ విజన్ విద్యాసంస్థల అధినేత విశ్వనాథ్ తాడిపత్రి మార్కెట్ డైరెక్టర్ బుక్కే జయరాం నాయక్, తెలుగు యువత నాయకులు తాండ్ర విక్రమ్, స్టోర్ పాల్గొన్నారు.

సచివాలయం ఉద్యోగి ఇంట్లో చోరీ

2.5 తులం బంగారు, పది తులాల వెండి దొంగతనం

విశాలాంధ్ర-గుంతకల్లు : స్థానిక జగ్జీవన్ కాలనీలో నివాసం ఉంటున్న సచివాలయం ఉద్యోగి ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. సోమవారం బొలికొండ రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు. బొలికొండ అతని భార్య క్రిస్మస్ పండగకు హిందూపురానికి వెళ్లి తిరిగి నిన్న రాత్రి తిరిగొచ్చారు. వారు తెచ్చిన లగేజీ ఇంట్లో పెట్టి పక్కనే ఉన్న వాళ్ళ మామ ఇంటికి వెళ్లారు. ఉదయం ఇంటికి వచ్చి చూస్తే తలుపులుకు తాళం పగులగొట్టి బెడ్ రూమ్ లో ఉన్న బీరువాలో వస్తువులు బట్టలు సూట్ కేస్‌లో బట్టలు చల్లా చదరంగా పడడంతో రెండున్నర తులం బంగారు పది తులాలు కాళ్ల పట్టీలు దొంగతనానికి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పక్కన సందులో ఉన్న ఓ ఇంట్లో సీసీ కెమెరాలు ధ్వంసం చేశాడని తెలిపారు.. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని చిన్న ముష్టురు గ్రామంలో పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. 34 మందికి కళ్ళ జోడు అవసరమని మరో 15 మందికి ఆపరేషన్లు చేయాల్సి ఉందని నిర్వాహకులు తెలిపారు. వీరిని బళ్లారి ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కోసం తరలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాంబాబు, రవి, విద్యార్థి సంఘం నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

48 గంటల్లోనే నిందితుడి అరెస్ట్

బంగారం, వెండి స్వాధీనం

విశాలాంధ్ర-కణేకల్లు: మండలంలో ఇటీవల జరిగిన భారీ చోరీ కేసును కనేకల్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో నిందితుడు ఆఫౌన్ రజాక్ వలీని అరెస్ట్ చేసి, దొంగలించిన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయదుర్గం రూరల్ సీఐ కె. వెంకటరమణ తెలిపారు. సోమవారం సాయంత్రం రాయదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కనేకల్ టౌన్‌కు చెందిన పెద్ద దేవర కుటుంబానికి చెందిన తభుసం వారి భర్త లతీఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని చెప్పారు. నిందితుడు ఇంటి వెనుక వైపు నుంచి ప్రవేశించి, బీరువాను బద్దలు కొట్టి అందులో ఉంచిన 10 తులాల బంగారు ఆభరణాలు, ఒక కేజీ వెండి ఆభరణాలు (మొత్తం విలువ సుమారు రూ.12 లక్షలు) దొంగలించినట్లు గుర్తించినట్లు తెలిపారు. రాయదుర్గం రూరల్ సీఐ కె. వెంకటరమణ, కనేకల్ ఇన్‌చార్జ్ (బొమ్మనహల్) ఎస్సై బి. నబీరసూల్, కనేకల్ పీఎస్సై వి.నారాయణరెడ్డి వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, అనంతపురం నుంచి క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి నేరస్థలాన్ని పరిశీలించారు.

టీడీపీ జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర-శింగనమల: టీడీపీ జిల్లా అధ్యక్షులు పూల నాగరాజుని ,ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ ని, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిని శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్, తెలుగు యువతర రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు సోమవారం గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బండి పరశురాం, శింగనమల ఆయకట్టు చైర్మన్ సత్యనారాయణ, అనంతపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి మట్లగొంది అనిల్,అనంతపురం పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరశురాం, శింగనమల నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి ,గుమ్మేపల్లి పాల్గొన్నారు.

గౌరవేతనాలు విడుదల చేయాలి..

విశాలాంధ్ర-కూడేరు : గత రెండు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన ఎంపీపీ, ఎంపీటీసీల గౌరవేతనాలను వెంటనే విడుదల చేయాలని, సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో కలెక్టర్, ఓ.ఆనంద్‌కు వినతిపత్రం అందజేసిన అందజేసినట్లు ఎంపీపీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుడేరు మండల ఎంపీపీ నారాయణ రెడ్డి విలేకరులకు తెలియజేశారు. జిల్లాఎంపీపీల సంఘం అధ్యక్షుడు బ్రహ్మసముద్రం ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీల రాప్తాడు ఎంపీపీ భర్త సత్యనారాయణ రెడ్డి,కొర్రకోడు ఎంపీటీసీ శిలాల్ రెడ్డి,ఎర్రగుంట్ల ఎంపిటిసి రాముడు పాల్గొన్నారు

మా టీచర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేయొద్దు

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రభుత్వం గత ఐదు నెలల క్రితం కేజీబీవీ టైప్ ఫోర్ హాస్టల్‌ను 9,10, ఇంటర్, విద్యార్థినుల కోసం ప్రారంభించి ఇద్దరు టీచర్లను ప్రభుత్వం నియమించింది. పట్టుమని 5 నెలలు కూడా కాకనే ఇద్దరు టీచర్లను బదిలీ చేశారు. విద్యార్థినుల ఇది జీర్ణించుకోలేక మా టీచర్లు మాకే కావాలంటూ సోమవారం హాస్టల్ ముందు ధర్నా చేశ్యారు. ఐదు నెలలకే విద్యార్థినులకు చదువులో ఆప్యాయంగా ప్రేమగా చూసుకుంటున్నందున ట్రాన్స్‌ఫర్ అయిన టీచర్లను మాకే కావాలని పట్టుబట్టారు. తక్షణమే ఎంఈఓ, టీచర్లు, కలుగజేసుకొని విద్యార్థినులను శాంతింపజేశారు. వీడియో కాల్ ద్వారా ఎమ్మెల్యే కలగజేసుకొని విద్యార్థినులకు స్పష్టత, భరోసా ఇచ్చారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్లియో పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జిలాన్ భాష పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జెసి. ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ 2025-26లో క్లియో పబ్లిక్ స్కూల్ విద్యార్థిని జి.ధన్విశ్రీ రెడ్డి (గ్రేడ్ 2) 2వ స్థానం సాధించినట్లు క్లియో పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జిలాన్ భాష తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా, మానసికంగా ఉంటారన్నారు. విద్యార్థిని జి.ధన్విశ్రీకి, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్లలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు.

ఐసిడిఎస్ సెక్టార్ సమావేశం..

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల కేంద్రంలోని 6వ సెంటర్‌లో మండల పరిధిలోని 64 అంగన్వాడీ సెంటర్లుకు సిడిపిఓ బిఎన్.శ్రీదేవి ఆధ్వర్యంలో సెక్టార్ మీటింగ్ నిర్వహించి పిల్లల ఎదుగుదల అభివృద్ధిపై దృష్టి పెట్టి, కచ్చితమైన ఎత్తు బరువు తీసి తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమాన్ని అమలు చేయాలని,ఐసిడిఎస్ పథకం లక్ష్యాలకు అనుగుణంగా జరగాలని అందరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పుష్ప,విజయ కుమారి,పద్మ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 30, డిసెంబర్ 2025

ఆర్టీసీలో కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఆర్టీసీలో కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గణేష్ కూడలిలోని సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ముఖ్య సమావేశం నిర్వహించారు. ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికుల పట్ల కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారన్నారు .నెల నెలా సక్రమంగా జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తూ ప్రభుత్వం ఇచ్చే జీతం లో కూడా 2000 రూపాయలు పట్టుకొని ఇస్తున్నారని ఇది చాలా దుర్మార్గమన్నారు. నెల అంతా కష్టపడిన మొత్తం జీతం చేతికి అందట్లేదని దీనిపైన అనేకసార్లు ఆయా డిపోల అధికారులకు కాంట్రాక్టర్లపై ఫిర్యాదు చేసిన స్పందించలేదన్నారు. కొన్ని సంవత్సరాల నుంచి ఆర్టీసీ లో గ్యారేజీలో పని చేస్తూ చాలీచాలని జీతాలతో జీవితాలు నెట్టుకొస్తున్న ఇప్పటికీ ప్రభుత్వం జీతాలు పెంచకుండా జీతాల్లోనే కాంట్రాక్టర్లు దోచుకునే విధంగా కాంట్రాక్టర్ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. కార్మికులకు న్యాయం చేయాలంటే కాంట్రాక్టర్ వ్యవస్థను రద్దుచేసి ఔట్సోర్సింగ్ కార్మికులకు నేరుగా ప్రభుత్వమే జీతాలు చెల్లించే విధానం తీసుకురావాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే భవిష్యత్తులో పోరాటాలు చేయడానికి వెనకాడమన్నారు వివిధ డిపోల నుంచి హరి నాయక్, వరనాథ్ , సాదిక్, మహానంద, ఆనంద్ పాల్గొన్నారు.

దళితుల భూములను కాపాడండి..

▶ సీపీఐ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య

విశాలాంధ్ర-పుట్టపర్తి: దళితులకు సంబంధించిన భూములను కాపాడి రైతులను ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సమస్యల పరిష్కార ప్రజావేదికలో ఈ మేరకు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాటమయ్య మాట్లాడుతూ కొంకల్లు గ్రామ రెవిన్యూ పొలం సర్వే నంబర్ 180- 1 ,నుండి 180-10లో పేద ప్రజలకు ప్రభుత్వం 1978సంలో డీ పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు.అప్పటినుంచి సాగు చేసుకుంటూ పంటలు పండించుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. వారికి ఈ భూమి తప్ప మరి ఎక్కడ భూమి లేదని, మా గ్రామానికి చెందిన సిద్ధరామప్ప కుమారుడు సన్న లింగప్పఅతను ఆంధ్రజ్యోతి దినపత్రికలో విలేకరిగా పనిచేస్తున్నాడన్నారు .అతని విలేఖరిగా పలుకుబడిన ఉపయోగించి 2014లో ఓ రిటైర్ తహసీల్దార్‌తో నకిలీ డీ పట్టాలు సృటించి, అక్రమ పద్ధతుల్లో రికార్డులు సృష్టించి పేద రైతుల భూములను కాజేసి వన్ బి, పాసుపుస్తకలు, అడంగల్ లో వారి కు సన్నలింగప్ప భార్య పేరుమీద 2.0 ఎకరాలు, ఇతని తల్లి సన్నీరమ్మ పేరు మీద 3.0 ఎకరాలు, ఇతని తండ్రి పేరు సిద్ధ రామప్ప మీద 3.0 ఎకరాలు, ఇతని తమ్ముని శ్రీరామప్పపేరు మీద 3.0 మొత్తం11 ఎకరాలు భూమిని అక్రమంగా నమోదు చేయించుకుని ఆన్లైన్లోనమోదు చేయించు కొని పంటరుణాలు, అన్నదాతసుఖీభవ, పంటల బీమా, బ్యాంకు రుణాలు తదితర రాయితీలన్నింటినీ అనుభవిస్తూ దళిత పేద రైతులైన మాకు అన్యాయం చేస్తున్నాడన్నారు. మాకు జరిగిన అన్యాయంపై అనేక పర్యాయాలు రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్నా న్యాయం జరగలేదన్నారు. సన్న లింగప్ప విలేకరీ కావడంతో అధికారులు చర్యలు తీసుకోలేదని,విలేఖరి అడ్డం పెట్టుకొని అతని ఆగడాలు అడ్డు లేకుండా పోతున్నాయన్నారు. కావున అధికారులు స్పందించి మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతు పాల్గొన్నారు.

వ్య.కా.సం రాష్ట్ర సదస్సు జయప్రదం చేద్దాం

వ్య.కా.సం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప

విశాలాంధ్ర-కదిరి: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జనవరి 10న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేద్దామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సాగుభూమి లేని వ్యవసాయ కూలీలు ఇప్పటికి అద్దె కూలీలుగానే జీవిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ఉపాధి కూలీలకు పనిదినాలు, కూలి చెల్లింపులు అస్తవ్యస్తంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. భూమిలేని కూలీలకు అసైన్మెంట్ పూర్తి చేసి సాగుభూములు కేటాయింపు చేయాలి.గ్రామీణ ఉపాధి పథకాన్ని బలహీనపరచే చర్యలు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, గౌరవాధ్యక్షులు కుల్లాయప్ప ఉప ప్రధాన కార్యదర్శి గుడాలగుంది రమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కౌన్సిల్ కొండయ్య, చౌడప్ప,ఆదెప్ప, తిరుపాలు, తిప్పన్న, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

22వ తేదీన చలో విజయవాడ

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలో విద్యుత్ మీటర్ రీడర్స్ జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ కిరణ్ కుమార్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఈయస్. వెంకటేష్ హాజరై మాట్లాడుతూ, మీటర్ రీడర్స్ సమస్యలను తక్షణ పరిష్కారం చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సమస్యలతో పాటు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 12న జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించాలని, ఉద్యోగ భద్రత జిల్లాలో రీడర్స్ సమస్యల పట్ల ఎస్ఈకి వినతి పత్రం, 2026 జనవరి 19, 20, 21 తేదీలో రిలే నిరాహార దీక్షలు, జనవరి 22వ తేదీన చలో సిఎండి కార్యక్రమం జరపాలని నిర్ణయించామన్నారు. మీటర్ రీడర్స్‌కి ఉద్యోగ భద్రతపై జనవరి ఫిబ్రవరిలో మీటర్ రీడర్స్ కార్యాచరణలపై తలపెట్టిన కార్యక్రమాలను అన్ని జిల్లాలలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. హిందూపురం డివిజన్ పరిధిలో ఏడు రోజుల బెల్లింగ్ పూర్తి చేయాలని అధికారుల ఒత్తిడిని అధికమించి సర్కులర్ ప్రకారంగా తొమ్మిది రోజులు కొనసాగించాలని డీఈని కలిసి వినతిపత్రం ఇవ్వడం, కార్యక్రమానికి రాష్ట్ర కోశాధికారి రమేష్ బాబు, ఎస్పీడీసీఎల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ భీమప్ప, ఉమ్మడి జిల్లా కోశాధికారి దస్తగిరి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, సత్య సాయి జిల్లా అధ్యక్షులు షానవాజ్, నవీన్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-గాండ్లపెంట: మండల పరిధిలోని చిన్న మిట్ట వద్ద నుంచి వద్దిరెడ్డిపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఎంపీడీవో రామకృష్ణ, పీఆర్ జేఈ రెడ్డి వరప్రసాద్, టీడీపీ మండల కన్వీనర్ ప్రసాద్, ఎంపీపీ సోమశేఖర్ భూమి పూజ నిర్వహించారు. కొన్ని సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో దాదాపు కోటి రూపాయల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌జీఎస్ ఈసీ ఆనంద్ కుమార్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ రామానుజన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి పాల్గొన్నారు.

మట్టి అక్రమ తరలింపు ఆపాలి

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండలంలోని పలు చెరువులలో అక్రమ మట్టి తరలింపు ఆపాలని కోరుతూ వైసిపి పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టి అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ రెడ్డి శేఖర్ కు బాధిత గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఉషశ్రీ మాట్లాడుతూ మండలంలోని కొత్తపల్లి, మాగే చెరువు తదితర చెరువులలో మంత్రి సవిత ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు చెరువులో ఉన్న మట్టి తరలింపు కోసం ఏపుగా పెరిగిన చెట్లను సైతం చంపేస్తున్నారని మంత్రి సవిత నియోజకవర్గం అక్రమ మట్టి, ఇసుక, కంకర, మైనింగ్‌లను అడ్డగా మార్చుకొని అక్రమ సంపాదన చేస్తుందని గ్రామస్తులు ఎవరైనా అడ్డుకొని ప్రశ్నిస్తే వారిపైన అక్రమ కేసులు బనాయిస్తూ చిత్రహింసలకు గురిచేస్తున్నారని, ప్రభుత్వ అధికారులను తన గుప్పెట్లో పెట్టుకొని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేస్తూ కొండలు, గుట్టలు, చెరువులు, స్మశాన వాటికలు కూడా ధ్వంసం చేస్తోందని ఈ అక్రమాలు ఆపకపోతే రానున్న రోజుల్లో కలెక్టరేట్ ముట్టడి చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, ఉపసర్పంచ్ వేణు, మాజీ కన్వీనర్ నారాయణరెడ్డి, పట్టణ కార్యదర్శి ఘట్టామంజు మాగచ్చేరు ఎంపీటీసీ నాగప్ప మాజీ డీలర్ బాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో శిశువు మృతి

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిపై బాలింత మృతదేహాన్ని తరలిస్తున్న మహా ప్రస్థానం వాహనం ముందు వెళ్తున్న లారీని ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో నవజాత శిశువు మృత్యువుతో పాటు ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి, హిందూపురం మండలం బసవన్న పల్లి గ్రామానికి చెందిన నజ్మాకు రెండేళ్ల క్రితం బత్తలపల్లి కి చెందిన కలీం తో వివాహం జరిగింది నజ్మా రెండో ప్రసవం కోసం ఆదివారం హిందూపురం ప్రభుత్వ వైద్యశాలలో చేరి ఆడ శిశువుకు జన్మనిచ్చింది ప్రసవం జరిగిన కొంతసేపటికే తీవ్ర రక్తస్రావంతో పాటు బ్లడ్ ప్రెషర్ పెరగడంతో ఆదివారం రాత్రి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అక్కడ చికిత్స పొందుతూ నజ్మా మృతి చెందింది, సోమవారం ఉదయాన్నే మహాప్రస్థానం వాహనంలో నజ్మా మృతదేహంతో పాటు కుటుంబ సభ్యులు స్వగ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలో పెనుకొండ, వద్ద వీరి వాహనం ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టింది ఈ ప్రమాదంలో నవజాత శిశువు మృతి చెందింది, పెనుకొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు,

రొద్దంలో రహదారి నిర్మాణ భూమి పూజ

విశాలాంధ్ర-రొద్దం: మండల కేంద్రంలో రొద్దంలో సోమవారం బీసీ కాలనీ రహదారి నిర్మాణానికి 20 లక్షల నిధులతో సీనియర్ తెలుగుదేశం నాయకులు మాధవ నాయుడు భూమి పూజ నిర్వహించారు. కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి ఈ చిన్నప్పయ్య, ట్రైలర్ ఆంజనేయులు అస్వర్త నారాయణ అరుణ్ రెడ్డి, మురళి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలు చట్ట పరిధిలోనే జీవించాలి

విశాలాంధ్ర-ధర్మవరం : టూ టౌన్ పరిధిలో ఉన్న ప్రజలు చట్టపరిధిలో జీవించాలని టు టౌన్ సీఐ ప్రభాకర్ తెలిపారు. సోమవారం వారు పలుచోట్ల గ్రామ ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చేయరాదని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటివి వాడకూడదని, మట్కా, గంబ్లింగ్ తదితర వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. అలా లేనియెడల కుటుంబము ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర - నంబులపూలకుంట: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మేకల చెరువులో సుదీర్ఘకాలంగా సేవలందించి బదిలీపై సింగనమల మండలానికి వెళ్లిన ఉపాధ్యాయుడు మహేశ్వర్ రెడ్డిని ఎస్‌టీయూ ఆధ్వర్యంలో ఎంఆర్సీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందరర్భంగా ఎంఈఓలు గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన ఉపాధ్యాయుడు మహేశ్వర్ రెడ్డి అని ప్రశంసించారు. ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా స్పందించి సేవలు అందించారని, సర్వీస్ మేటర్స్‌లో ఎంఆర్సీ సిబ్బందికి చక్కని సహకారం అందించారని తెలిపారు. ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయుడిని సన్మానించడం ఆనందించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, శంకర్, శివకుమార్, అలాగే ఎంఆర్సీ సిబ్బంది ఈశ్వర్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు అండగా విశాలాంధ్ర పత్రిక

విశాలాంధ్ర-నల్లమాడ: విశాలాంధ్ర 2026 నూతన క్యాలెండర్లు సోమవారం సీపీఐ పార్టీ మండల కార్యదర్శి వలపి వెంకటరమణ ఆధ్వర్యంలో ఏపీఎం గోపాల్ అధ్యక్షతన విశాలాంధ్ర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాలాంధ్ర దిన పత్రిక బడుగు బలహీన పేద వర్గాల పత్రికన్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విలేకరి గంగులయ్య, సీపీఐ మండల సహాయక కార్యదర్శి నాగేంద్ర, వెలుగు సీసీలు చౌడప్ప, రెడ్డి శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం

విశాలాంధ్ర-తనకల్లు: 2026వ సంవత్సరం విశాలాంధ్ర క్యాలెండర్ ను స్థానిక ఎస్సై గోపి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం స్పందిస్తూ దినదినాభివృద్ధి చెందుతున్న విశాలాంధ్ర పత్రిక ఇంకా ఉన్నతి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపితో పాటు పోలీస్ సిబ్బంది విశాలాంధ్ర రిపోర్టర్ శ్రీనివాసులు. పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలను అద్భుతంగా నిర్వహిస్తాం ..

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు శ్రీమత్ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆలయ అధికారులు సిబ్బందితో చర్చించారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఉదయం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఆటంకాలు జరగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. తిరుమాడు వీధులలో శానిటేషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా తగిన ఏర్పాటు చేయాలని మునిసిపల్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం భక్తుల కోసం తయారుచేసిన లడ్డు ప్రసాదాలను తనిఖీ చేశారు. మార్చిలో జరగనున్న బ్రహ్మోత్సవాలను అద్భుతంగా నిర్వహించే విధంగా పట్టణ ప్రముఖులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకు వెళ్లే విధంగా పని చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోనీ చౌడేశ్వరి కళ్యాణ మండలం లో సోమవారం గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు శ్యాం బాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 200 మంది పేదమహిళలకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏడాదికి ఒకొక్క కుటుంబానికి 1లక్షా 50వేలు లబ్ది చేకూరేలా దేశంలో ఏపీలోనే పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉందాం..

విశాలాంధ్ర-గోరంట్ల: స్థానిక శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్పీవిఎం డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, భక్తవత్సలం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్‌పిఓలు అజాద్, బాల మోహన్ అరవింద్ నంద గోపాల్‌ల పర్యవేక్షణలో డ్రగ్స్ మహమ్మారిని తరిమికోడదాం అంటూ బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ మానవహారం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు, అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వాసవి మహల్ నందు ఏర్పాటు చేసిన డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీ సభ్యులకు సన్మానం

విశాలాంధ్ర-అగళి : టీడీపీలో మడకశిర నియోజకవర్గం నుంచి కొత్తగా ఎన్నికైన పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ మూర్తి, రఘురాం, పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ రత్నమ్మ, పార్లమెంట్ అఫీషియల్ స్పోక్ పర్సన్ నాగేంద్ర, పార్లమెంట్ సెక్రెటరీ ఓబులేష్‌లను సోమవారం పార్టీ అధ్యక్షులు టిటిడి పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం టిడిపి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్లు నాయకులు పాల్గొన్నారు.

హత్య కేసులో 8 మంది అరెస్టు

విశాలాంధ్ర-హిందూపురం హిందూపురంలో గత నాలుగు రోజుల క్రితం అంబేద్కర్ సర్కిల్లో ఉన్న సాయి కిరణ్ బెడ్డింగ్ సెంటర్లో, కర్ణాటక కు చెందిన మహిపాల్ అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. బెడ్డింగ్ సెంటర్ నిర్వాహకులు హత్య సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, 8 మంది నిందితులను అరెస్టు చేసి సోమవారం నిందితులను కోర్టుకు హాజరు పరిచినట్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సిఐ. రాజగోపాల్ నాయుడు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పత్రికా సమావేశంలో తెలిపారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-తాడిమర్రి: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో మండలంలోని అనేక గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించిందని నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. సోమవారం నార్పల మండలం తుంపిరి డీప్ కట్ నుండి మండలంలోని రామాపురం, కునుకుంట్ల, చిల్ల కొండయ్య పల్లి, గుడ్డంపల్లి గ్రామస్తుల దాహార్తి తీర్చేందుకు నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో తాడిమర్రి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్, వైస్ ఎంపీపీ కృష్ణ నాయుడు, ప్రధాన కార్యదర్శి ఆర్వేటి ఆనంద్, నాగార్జున పాల్గొన్నారు.

బాలాజీ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-నల్లమాడ: మండల కేంద్రంలోని శ్రీ బాలాజి విద్యాసంస్థలు పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మహేంద్ర మాట్లాడుతూ బాలాజీ విద్యాసంస్థలు ప్రభుత్వ అనుమతులు లేకుండా హాస్టల్ నడుపుతూ అదేవిధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు మానసిక ఒత్తిడికి గురిచేసి విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రేరేపిస్తున్న శ్రీ బాలాజీ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. హాస్టల్లో వసతులు సరిగ్గా లేవుని తెలిపారు. బాలాజీ విద్యాసంస్థలను సీజ్ చేయాలని లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు విగ్నేష్, గణేష్, కుళాయి, కార్తీక్, బన్నీ, జగదీష్, లోకేష్ పాల్గొన్నారు.

ఎంపీని సన్మానించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-నల్లచెరువు: తిరుమల దర్శనం నిమిత్తం వెళ్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నల్లచెరువు మీదుగా ప్రయాణిస్తున్న విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు సోమవారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఎదుట ఆయనను ఆపి పూలదండలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ టీడీపీ నాయకులను ఆప్యాయంగా పలకరించారు. పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ అంజనప్ప, డ్రిప్పు చలపతి, రాంప్రసాద్, వర్ల భరత్, ఇంతియాజ్, శ్రీనివాసులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి విదార్థి మృతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోనే తలమార్ల గ్రామానికి చెందిన. ఎరికల శేఖర్, కుమారుడు, ఎరికల చరణ్, గ్రామ సమీపంలోనే ప్రమాదవశాతంతో సోమవారం సాయంకాలం బావిలో పడి మృతి చెందాడు. గామంలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకునేవాడు సోమవారం పాఠశాల ముగించుకొని. బహిర రూముకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. పోలీసులకు తెలియడంతో సంఘటన స్థలానికి ఫైరింజన్ ద్వారా మోటార్ల ద్వారా నీటిని తోడి మృతి చెందిన విద్యార్థిని బయటకు తీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ మారుతి శంకర్, తెలిపారు.

31వ తేదీన కౌన్సిల్ అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం లోని కౌన్సిల్ హాలులో ఈనెల 31వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ అత్యవసర సమావేశమును నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సమావేశంలో 2026-27 బడ్జెట్ చర్చించే అంశము ఉంటుందని తెలిపారు. తదుపరి పట్టణంలోని పలు సమస్య లపై చర్చించడం జరుగుతుందన్నారు. కావున కౌన్సిలర్లు సకాలంలో హాజరుకావాలని వారు తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

రూ. 6 వేల జరిమానా, బాధిత బాలికకు రూ.75 వేలు అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం: 2025వ మే 5వ తేదీ ధర్మవరం మండలం గుడ్లూరు గ్రామ శివారులో బాధిత బాలిక ప్రైవేట్ పార్టులను తన మొబైల్‌లో ఫోటోలు తీసి అసభ్యంగా ప్రవర్తించాడన్న ఫిర్యాదు మేరకు అప్పట్లో రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. విచారణ జరగగా గరుడంపల్లి నరసింహులు పోక్సో కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష తోపాటు 6 వేల జరిమానా విధించడం జరిగిందని, అదేవిధంగా బాధిత బాలికకు ప్రభుత్వం తరపున 75 వేల రూపాయలు నగదు అందజేశామని డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. స్పెషల్ పోక్సో కోర్టు మేజిస్ట్రేట్ ఈ తీర్పు ఇచ్చిందన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో పిపి లక్ష్మీనారాయణ, లైజనింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, సకాలంలో సాక్షులని హాజరు పరిచి శిక్షపడేలా చేసిన ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ రామాంజనేయులు సిబ్బందిని ఎస్పీ సతీష్‌కుమార్ అభినందించారు.

అనాథ ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని గొట్లూరు అనాథాశ్రమంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని చెన్నె కొత్తపల్లి డిప్యూటీ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తమ మామ శ్రీరాములు జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. అనంతరం శ్రీరాములకు ఘనంగా నివాళులర్పించారు. తదుపరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మా మామ జ్ఞాపకార్థం ఇటువంటి సేవా కార్యక్రమం చేయడం నాకెంతో సంతోషాలు ఇచ్చిందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేయాలని దీనితో మానవతా విలువలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు ప్రఫుల్ల చంద్ర దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం భార్య సంధ్యారాణి, నరేంద్ర, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థను మరింత విస్తరింపజేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థలు మరింత విస్తరింపజేయాలని సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి తెలిపారు. సోమవారం వారు కళాజ్యోతిలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవాగుణం కలిగిన రాజశేఖర్ (రాజు స్వామి), ప్రమాదంలో గాయపడిన జీవనం కొనసాగిస్తున్న మానవతా సభ్యుడు మహేంద్రను వారు సమస్త తరపున ఘనంగా సన్మానించారు. మానవతా సంస్థ ఆశయాలు, సేవా కార్యక్రమాల గురించి అధ్యక్షులు జగ్గా వేణుగోపాల్, అకాడమిక్ డైరెక్టర్లు రామకృష?, రాంప్రసాద్ కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో 30 మంది పాల్గొన్నారు. ఇందులో సంస్థ ఉపాధ్యక్షులు మంజునాథ్ కోశాధికారి సల్లా చంద్రశేఖర్, డైరెక్టర్ ఆంజనేయులు, ప్రభాకర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ పరిసరాల్లో కంప తొలగించండి

విశాలాంధ్ర-ధర్మవరం: రైల్వేటేషన్ పరిసర ప్రాంతాల్లో అధికంగా కంపచెట్లు, హైడ్ అవుట్ ప్లేసెస్ వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని రైల్వేటేషన్ మాస్టర్ నరసింహ నాయుడుకు సోమవారం టూ టౌన్ సిఐ రెడ్డప్ప వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కంపచెట్లు హైడ్ అవుట్ ప్లేసెస్ ఉండటం వల్ల అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్నదని తెలిపారు. కావున ప్రజలకు, ప్రయాణికులకు, ఉద్యోగులకు భద్రత కల్పించాలని, వెంటనే లైటింగ్ వ్యవస్థ సీసీ కెమెరాలు అమర్చాలని కోరారు. స్పందించిన రైల్వే స్టేషన్ మాస్టర్ నరసింహా నాయుడు మాట్లాడుతూ ఉన్నతాధికారులకు తమ సమస్యను తెలిపి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com కర్నూలు, మంగళవారం 30, డిసెంబరు 2025

వసతులు లేని మస్టర్ డివిజన్లు

విశాలాంధ్ర-ధర్మవరం: పురపాలక సంఘములో మస్టర్ డివిజన్లు వసతులు లేనివిధంగా ఉన్నాయని, అదేవిధంగా మస్టర్ పాయింట్ మూడవ డివిజన్లో లేదు అని శ్రీ సత్యసాయి జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు అయూబ్ ఖాన్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ధర్మవరం పురపాలక సంఘంలో పారిశుద్ధ్య విభాగము నందు 250 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారని, పారిశుద్ధ్య కార్మికులకు వార్డుల వారిగా పని విభజించడంలో భాగంగా, ధర్మవరం మున్సిపాలిటీ నందు నాలుగు మస్టర్ డివిజన్లుగా ఏర్పాటుచేసుకోవడం జరిగింది అన్నారు. 1వ, డివిజన్ శివానగర్లోని దిమ్మెల సెంటర్ వద్ద, 2వ, డివిజన్ పాత మున్సిపల్ ఆఫీస్ వద్దగల కోట స్కూల్ వెనకాల, 3వ, డివిజన్ కొత్తపేట ఉషోదయ స్కూల్ వద్ద, 4వ,డివిజన్ ఇందిరా నగర్ లోని వాటర్ ట్యాంక్ వద్ద కలవు అని తెలిపారు.అయితే మూడవ డివిజన్‌లో పనిచేస్తున్న కార్మికులకు మస్టర్ ఆఫీసు లేదు, ఎండకాలమైన, వర్షాకాల మైన, చలికాలం అయినా, రోడ్లోనే కార్మికులకు మస్టర్ వేస్తూ పనులకు పంపించడం ఎంతవరకు సమంజసమని వారు అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ జిల్లా కమిటీలో సముచిత స్థానం

విశాలాంధ్ర-ధర్మవరం: డిసెంబర్ 28వ తేదీ మడకశిరలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ నాలుగవ జిల్లా కౌన్సిల్ నందు జిల్లా నూతన కమిటీని ఎన్నికల అధికారులు ఎస్ఎస్ నాయుడు, శెట్టిపి జయ చంద్రా రెడ్డి ప్రకటించారు. ఇందులో పట్టణానికి చెందిన ఆర్. రామకృష్ణ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పి.అమర్ నారాయణరెడ్డి జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరితోపాటు మహిళా జిల్లా కార్యదర్శిగా సి.నాగేంద్రమ్మ ,రాష్ట్ర కౌన్సిలర్ గా మేరీ వర కుమారి, జిల్లా అడిట్ కమిటీ సభ్యులుగా ఎం.ఆదినారాయణ ,జింక హరికృష్ణ, జిల్లా సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్ గా బిల్లే రామాంజనేయులు, జిల్లా సాంస్కృతిక సబ్ కమిటీ కో కన్వీనర్ గా ఎం.ఆదిశేషు, జిల్లా మున్సిపల్ సబ్ కమిటీ కో కన్వీనర్‌గా హెచ్. రామాంజనేయులు,జిల్లా క్రీడా కమిటీ కో కన్వీనర్‌గా వై.అమర్నాథ్ రెడ్డి, ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల యుటిఎఫ్ పక్షాన రాజీ లేని పోరాటాలు కొనసాగిస్తామని కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి 12వ పి.ఆర్.సి కమిటీని నియమించాలని కమిటీ నియామకం ఆలస్యమైతే 30 శాతముతో మధ్యంతర భృతి ప్రకటిం.చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తన ఎన్నికకు సహకరించిన యుటిఎఫ్ జిల్లా ,రాష్ట్ర , కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని మల్లేనిపల్లిలో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు సర్వం పూర్తి కావడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్తర ద్వారా ప్రవేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కావున గ్రామస్తులు భక్తాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిలను దర్శించుకోవాలని వారు కోరారు.

రైల్వేటేషన్ పరిసర ప్రాంతాల్లో కంప చెట్లను తొలగించండి

విశాలాంధ్ర-ధర్మవరం: రైల్వేటేషన్ పరిసర ప్రాంతాల యందు అధికంగా కంపచెట్లు, హైడ్ అవుట్ ప్లేసెస్ వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని రైల్వేటేషన్ మాస్టర్ నరసింహనాయుడుకు టూ టౌన్ సిఐ రెడ్డప్ప వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గంప చెట్లు హైడ్ అవుట్ ప్లేసెస్ ఉండటం వల్ల అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్నదని తెలిపారు. కావున ప్రజలకు, ప్రయాణికులకు, ఉద్యోగులకు భద్రత కల్పించాలని, వెంటనే లైటింగ్ వ్యవస్థ సీసీ కెమెరాలు అమర్చ వలసినదిగా వారు తెలిపారు. స్పందించిన రైల్వే స్టేషన్ మాస్టర్ నరసింహా నాయుడు మాట్లాడుతూ ఉన్నతాధికారులకు తమ సమస్యను తెలిపి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

దోచుకోవడం... దాచుకోవడమే అధికారుల పని తీరు

మండిపడ్డ కౌన్సిలర్లు ..

విశాలాంధ్ర-కదిరి: మున్సిపాలిటీ కార్యాలయంలో పని చేసే కొందరు అధికారులు దోసుకోవడం... దాసుకోవడమే లక్ష్యంగా అధికారులు పని చేస్తున్నారని పలువురు కౌన్సిలర్లు మండిపడ్డారు.పట్టణానికి సరఫరా అవుతున్న తాగునీటి పైప్ లైన్ మరమ్మతుల పేరుతో లక్షల రూపాయలు దుర్వినియోగంపై నిగ్గు తేల్చారు.మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలను ఆమోదిస్తూ కొన్ని వాయిదా వేశారు.పాత మోటార్లు తరచూ మరమ్మతులకు గురి వస్తున్నాయని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. చెర్లోపల్లి డ్యామ్ నుండి కదిరి పట్టణానికి తాగునీరు పంపిణీ కోసం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో వచ్చే ఫిబ్రవరి నుండి పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దిల్షాదున్నిసా, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-కదిరి: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని,రైతు సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినికల్ తీసుకవచ్చినట్లు కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. సోమవారం రూరల్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి కొంతమంది చెందిన రైతులు పడుతున్న ఇబ్బందులపై రాష్ట్రంలో భూ సమస్యలతో రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి భూ సమస్యల్ని రెవెన్యూ క్లినిక్ ద్వారా ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం గాని సెక్షన్ 22ఏభూ సమస్య ను కేవలం 24 గంటల్లో శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడి సమస్యలను పరిష్కరించి (ఎన్‌ఓసి) పత్రాలను రైతులకు అందజేశారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం గాని సమస్యను ఉదయం అర్జీ ఇస్తే సాయంత్రానికి సమస్యను పరిష్కరించినందుకు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

నేడు రీ సర్వేపై గ్రామసభ

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు రెవిన్యూ పొలంలోనే భూముల యొక్క రీసర్ పై గ్రామ సభను మంగళవారం నిర్వహించడం జరుగుతుందని. ఇన్చార్జ్ తాసిల్దార్ బాలాంజనేయులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ పొలంలో భూములు ఉన్న రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారుఈ సర్వేపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

ప్రతి చెరువును హంద్రీనీవా జలాలతో నింపాలి

విశాలాంధ్ర - నంబులపూలకుంట: మండలంలోని ప్రతి చెరువును హంద్రీనీవా

కాలువల ద్వారా కృష్ణా జలాలతో నింపాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిప్యూటీ తహసీల్దార్ శారదకు వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా రైతు సంఘం నాయకులు గంగిరెడ్డి, స్వామిరెడ్డి, ఈశ్వరరెడ్డి, మల్లారెడ్డి మాట్లాడుతూ హంద్రీనీవా కాలువ ద్వారా ఇప్పటికే వంకమద్ది, గౌకనపల్లి చెరువులు నిండాయని తెలిపారు. కాలువ సమీపంలో ఉన్న కొత్తకుంట, పెద్దచెరువు, దేవరచెరువులకు కూడా నీరు చేరితే ఆయా చెరువుల కింద ఉన్న వ్యవసాయ భూములు సాగులోకి వస్తాయని అన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి ప్రతి చెరువుకు నీరు అందేలా తగిన చర్యలు చేపట్టాలని వారు కోరారు.

రైతు సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-పుట్టపర్తి: రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో రెవిన్యూ క్లినిక్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకువచ్చిన రెవెన్యూ క్లినిక్‌లను తొలిసారి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ రెవిన్యూ సమస్యలపై అర్జీలు అందజేసేందుకు తరలివచ్చే ప్రజానీకానికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని డివిజన్లకు వేరువేరుగా కౌంటర్లను ఏర్పాటు చేసామన్నారు. ఇప్పటికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక పేరిట ప్రతి సోమవారం కలెక్టరేట్ లో అధికారులు అర్జీలు స్వీకరిస్తున్నారన్నారు. అయితే రెవెన్యూ కు సంబంధించి అనేక సమస్యలు అలాగే పెండింగ్ లో ఉండడంతో పదేపదే అర్జీలు పునరావృతం అవుతుండడంతో ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందన్నారు .వీలైనంతవరకు రెవెన్యూ సమస్యలు పరిష్కరించేలా, పరిష్కారం కాని వాటికి సంబంధించి కోర్టులను ఏ విధంగా ఆశ్రయించాలో సూచనలు చేసేలా ఈ రెవెన్యూ క్లినిక్ లు

ఉపయోగపడనున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అందరూ రెవెన్యూ అధికారులు సిబ్బంది ఈ క్లినిక్ లలో అందుబాటులో ఉండి రెవిన్యూ సమస్యలకు పరిష్కారం చూపనున్నారన్నారు. ప్రతినెల నాలుగవ సోమవారం ఈ రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెవిన్యూ క్లినిక్‌లలో వచ్చే అర్జీలకు సంబంధించి తక్షణమే సంబంధిత తహసిల్దార్లు గ్రామ రెవిన్యూ అధికారులతో మాట్లాడి మార్పులు చేర్పులకు సంబంధించి తక్షణ నిర్ణయాలు తీసుకుంటారని వీలైనంత త్వరగా అర్జీల పరిష్కారానికి కృషి చేస్తామన్నారన్నారు. ఈ రెవెన్యూ క్లినిక్ ల ఏర్పాటుకు సంబంధించి కార్యక్రమం అనంతరం ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని ముందుకెళతామని స్పష్టం చేశారు. రెవిన్యూ క్లినిక్ లకు తరలివచ్చే ప్రజలకు తాగునీరు భోజన సదుపాయం కల్పించినట్లు తెలిపారు.

జాతీయ క్రీడాపోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కంబదూరు మండలం నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. జనవరి 17న కేరళలలో జరిగే క్రీడల్లో గురునాథ్, ఆఫ్రిన్, ఢిల్లీలో జనవరి 30న జరిగే జాతీయ క్రీడల్లో మనోజ్, నాగపూర్‌లో ఫిబ్రవరి 4న జరిగే పోటీలకు మనోజ్, ఛత్తీస్‌గఢ్‌లో జరిగే పోటీలలో పాల్గొంటారని హెచ్‌ఎం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు అభినందించారు.

సేవలను అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ :చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఆనంద్ అభినందించారు. సోమవారం ట్రస్ట్ వ్యవస్థాపకులు బద్దే నాయక్, దేగవత్ రవీంద్రలతో కలిసి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛమిచ్చి అభినందనలు తెలియ జేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మీ సామాజిక సేవ కార్యక్రమాలు పేదలకు విద్యా వైద్యం నిరుపేదల సంక్షేమ రంగాలలో మీ ట్రస్టు ఎంతో ఉపయోగపడుతుందని, మీ సేవా కార్యక్రమాలలో కలెక్టర్ ఆధ్వర్యంలో ఏదో ఒక రోజు వచ్చి మీ కార్యక్రమాలలో పాలుపంచుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. మీలాంటి ప్రశ్న చూసి మరి కొంతమంది ముందుకు వచ్చి సమాజ సేవకు విద్యా వైద్యానికి ఎంతో దోహదపడుతుందని ట్రస్టు సభ్యులు బద్దె నాయకులు అభినందించారు.

సెల్ టవర్ తక్షణమే నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-కణేకల్లు: కణేకల్ పట్టణం రామనగర్ 6వ వార్డులో జనావాసాలు, హెచ్ఎల్‌సి పాఠశాల సమీపంలో ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఇండస్ టవర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సెల్ టవర్ నిర్మాణ పనులు చేపట్టడంపై కాలనీవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తు సోమవారం తాసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. నివాస ప్రాంతంలో సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల రేడియేషన్ ప్రభావంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ముఖ్యంగా హెచ్.ఎల్.సి ప్రభుత్వ పాఠశాల సమీపంలో టవర్ నిర్మాణం చిన్నారులపై ప్రతికూల ప్రభావం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. సెల్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు నివాసులైన గోపాల్ రెడ్డి, షేక్షావలి, ఎం.మల్లమ్మ, తిమ్మప్ప, కవిట్ మహబూబ్ సాబ్, అబ్దుల్ రెహ్మాన్, కలేకుర్తి జయరాం రెడ్డి, రహంతుల్లా పెద్దదేవర, అనిల్ రెడ్డి, ఎం. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేకి రైతులందరూ అధికారులకు సహకరించండి

విశాలాంధ్ర-కూడేరు: మండలపరిధిలోని గోటుకూరు,కమ్మూరు గ్రామ రెవెన్యూ పంచాయతీల యందు జనవరి 2వ తేదీ నుండి జరిగే భూముల రిసర్వేలో భాగంగా ప్రతి ఒక్క రైతు సహకరించాలని సోమవారం నిర్వహించిన గ్రామసభలలోరీ సర్వే డిటి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే జరిగే రోజున ప్రతి ఒక్క రైతు వారి భూమి వద్దకు హాజరై, వారి సరిహద్దులు చూపించవలెను అని తెలిపారు. కమ్మూరు రెవెన్యూ పొలం విస్తీర్ణం 8420 ఎకరాలు ఖచ్చితమైన కొలతలు స్పష్టమైన విస్తీర్ణంతో నూతన భూ రికార్డులు తయారు చేయబడతాయి అని తెలిపారు. ఇకపై సరిహద్దు వివాదాలు తొలగిపోతాయని, భూ యజమానులు వారి పేరు ఆధార్ నెంబర్ మొబైల్ నెంబర్. రెవెన్యూ రికార్డులలో నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం అధికారులు గ్రామ ప్రజలు కలిసి ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రిసర్వే డిటి ప్రసాద్, మండల సర్వే అయేషా సిద్దికా, వీఆర్వోలు, కుల్లాయి స్వామి, రామకృష్ణ, గ్రామపంచాయతీ సెక్రటరీ హరినాథ్, కమ్మూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ చిన్న రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, కమ్మూరు భాష, ఎర్రి స్వామి తెలుగుదేశం పార్టీ నాయకులుకమ్మూరు, అరవకూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర - నంబులపూలకుంట: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థినులు వంద రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని కెజిబివి మానిటరింగ్ స్పెషల్ ఆఫీసర్, ఎంపిడివో పార్థసారధి ప్రిన్సిపాల్ రిహానాను ఆదేశించారు. సోమవారం డిప్యూటీ ఎంపిడివో మాధవరెడ్డితో కలిసి ఆయన పాఠశాల రికార్డులు, పాఠ్య బోధన, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. హిందీ ఉపాధ్యాయురాలు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిన నేపథ్యంలో, విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయ ఉపాధ్యాయురాలిని నియమించుకోవాలని సూచించారు. విద్యార్థినులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని వారితో కలిసి భుజించి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తరగతి గదిలో బోధనను పరిశీలించి, విద్యార్థులతో కలిసి పాఠాలను విన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని విద్యార్థినుల అభ్యాస సామర్థ్యాన్ని మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

యూటిఎఫ్ జిల్లా కార్యవర్గంలో గోరంట్లకు పెద్ద పీట

విశాలాంధ్ర-గోరంట్ల: యూటిఎఫ్ జిల్లా 4వ కౌన్సిల్ సమావేశం మడకశిరలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గ ఏర్పాటు చేశారు, జిల్లా కమిటీలో గోరంట్ల మండలానికి చెందిన పి .మురళి జిల్లా కార్యదర్శిగాను, టి.కిష్టప్పను ఆడిట్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయుల సమస్యల కోసం రాజీలేని పోరాటం చేస్తామని తెలియజేశారు.

ముందే.. అక్రమ రవాణా
ఆపై ట్రాక్టర్ల అతి వేగం

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని పట్టా పగలే ఇసుక అక్రమ రవాణా చేస్తూనే అతివేగంతో ప్రయాణిస్తుండటంతో ప్రజలు రోడ్డు దాటాలంటేనే భయపడుతున్నారు. ఇసుక ట్రాక్టర్ బస్టాండ్ రోడ్డు మీద వెళ్లకుండా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, చౌడమ్మ విధి, కోటవిధిలో ఇసుక ట్రాక్టర్ మితిమీరిన వేగంతో ఆ వాహనాల వేగానికి ప్రజలు దూరంగా పరుగెత్తాల్సి వస్తుందే తప్ప డ్రైవర్లు మాత్రం వేగాన్ని నియంత్రించడం లేదు. మండలంలో అడ్డు అదుపులేకుండా వేగంగా ప్రయాణిస్తున్న వాహనాలపై రవాణా శాఖ కొరడా ఝులిపించాల్సి అవసరం ఉన్నా.ఆ దిశగా ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు.రాత్రి సమయంలో

ట్రాక్టర్ ఐచర్ వాహనలు అతి వేగంలో వెళ్లడంతో రాత్రి సమయంలో వాకర్ చేసే వాళ్ళే భయపడే పరిస్థితి ఏర్పడింది. రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారుల కళ్లెదుటే ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా నిలువరించలేకపోతున్నారు. అధికారులెక్కడ చూస్తారోనన్న భయంతో అక్రమ రవాణాదారులు ట్రాక్టర్ల స్పీడును పెంచుతూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. అతివేగం ప్రమాదమని తెలిసినా ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. లైసెన్సు లేని డ్రైవర్లు, లేబర్లే డ్రైవర్లుగా అవతారమెత్తుతూ ట్రాక్టర్లను అతి వేగాన్ని అదుపు చేసేందుకు ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నానో యూరియా వాడండి

విశాలాంధ్ర - అగళి : రైతులు సాగుచేసే వివిధ పంటలకు రసానిక ఎరువులు వాడకాన్ని తగ్గించి నానో యూరియా ఎరువులు వాడాలని ఎఓ నాగరాజు రైతుల్లో అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్,జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు అగళి మండలంలోని మధుడి, నరసంబుది గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.రైతు సేవ కేంద్రాల్లో రైతు సేవ కేంద్రం అధికారి తన పరిధిలో ఉన్న రైతులకు పంటల వారీగా రసాయనిక మందులు,ఎరువుల వాడకం పైన అదేవిధంగా యూరియా, నానో యూరియా, నానో డి ఏ పి వాడకం పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది, పాల్గొన్నారు.

యువ మోర్చా అధ్యక్షుడికి సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: భారతీయ జనతా పార్టీ నూతన యువమోర్చా అధ్యక్షుడిగా బిల్లుకులాయప్ప యాదవ్ ఎన్నికైన తర్వాత సోమవారం పెనుకొండ పట్టణ నందు భారతీయ జనతా పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఏనుముల రామకృష్ణ ఇంటికి వచ్చిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులుతో కలిసి ఘనంగా సన్మానించారు. యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిల్లుకుల్లాయప్ప మాట్లాడుతూ జిల్లాలో యువ నాయకత్వం బలోపేతం చేయుటకు సీనియర్ నాయకులు సలహాలు సూచనలు అందరి సహకారం తీసుకుంటామని బిజెపి కుటుంబ సభ్యులందరూ కలిసి యువ నాయకులకూ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రామాంజనేయులు, రవి, హనుమంతు యాదవ్,ముత్యాలమ్మ,వేదవ్యాస్,హరీష్ కృష్ణ వంశీకృష్ణ ధనంజనేయులు,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని మోపురుగుండు గ్రామంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా ఆధ్వర్యంలో అధికారులు స్క్రబ్ టైఫస్ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో మాలతీయన్ మందును పిచికారి చేసారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్ల మాట్లాడుతూ ఈవ్యాధి చిగ్గర్ మైట్ అనే క్రిమి కాటుద్వారా ఓరియంటియో సుషుగమీ పేరుగల బ్యాక్టీరియా వలన సంక్రమిస్తుందని,ఈ చిగ్గర్ మైట్ గడ్డివాములు,పొలాలు,పొదలు,పశువులపాకలు, వ్యవసాయ క్షేత్రాలలో ఆవాసం ఉంటుందని, వీటిలో పనిచేసే వారికి ఈ వ్యాధి ప్రమాదంగా ఉంటుందని కాబట్టి వీటిలో పనిచేసేవారు తగినజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా,డిప్యూటీ ఎంపిడిఓ నాగరాజు నాయక్,సి హెచ్ ఓ క్రిష్ణవేణీ, ఆరోగ్య కార్యకర్తలు నరసింహులు,రమేష్, కుమార్, ఏఎన్ఎం సరిత ఉపాధ్యాయులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘం నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తనకల్లు : స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం నందు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 2026 నూతన సంవత్సరం డైరీ ,క్యాలెండర్ మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి కళ్యాణి విడుదల చేశారు ఈ సందరరేగా మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి కళ్యాణి మాట్లాడుతూ 79 సంవత్సరాలు ఉపాధ్యాయ సేవలో ఉంటున్న ఏకైక గొప్ప సంఘం మన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అని కొనియాడారు. జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా ఎస్టియు పనిచేస్తుందని ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్సి నియమించి, మధ్యంతర బృతిని ప్రకటించాలని, పెండింగ్ డీఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్ వి ఎన్ ప్రసాద్, సుకుమార్, నరసింహులు, మోహన్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, జగదీష్, ఆర్థిక ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, రామాంజలి నాయక్, శివకుమార్, కుల్లాయి నాయక్, హరి నాయక్, అనిల్ నాయక్, ఎమ్మార్సీ సిబ్బంది జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలనీ శింగనమల అయ్యప్ప స్వామి భక్తమండలి సభ్యులు సోమవారం తహసిల్దార్ శేషారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరముల నుండి అయ్యప్ప ఉత్సవాలు పూజలు మండల దీక్షలు ఘనంగా జరుగుతున్నాయని అయితే ఇంతవరకు మా గ్రామంలో అయ్యప్ప స్వామి దేవాలయం లేదని, భక్తులు పూజలు నిర్వహించుకొ నేందుకు ఆలయ నిర్మాణానికి ప్రభుతం తరుపున స్థలం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తమండలి సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి అంగరంగ వైభవంగా ముస్తాబు

విశాలాంధ్ర-గుంతకల్లు: అంగరంగ వైభవంగా ముస్తబోతున్న రాతి దేవస్థానం విద్యుత్ కాంతులతో చుట్టూ పరివారదేవులతో విరుజల్లుతున్న శ్రీవారి దేవస్థానం వైకుంఠ ఏకాదశిన భక్తులు కోరిన కోరికలు తీర్చే స్వామివారి ఆశీస్సులు ఉంటాయని ఆలయ వ్యవస్థాపకులు తలారి రామ్ చరణ్ తేజ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం దేవాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ కాంతులతో చుట్టూ పరివార దేవతలతో విరాజిల్లుతున్న శ్రీవారి దేవస్థానం సోమవారం రాత్రి 11:55 నిమిషాలకు మోక్ష ద్వారం ప్రారంభమగును తెల్లవారుజామున 4 గంటలకు ఉత్తర ద్వార దర్శనం భక్తాలు చేసుకుని స్వామి అమ్మవారి అనుగ్రహం ఆశీస్సులు పొందాలని అన్నారు. అనంతరం సోమవారం రాత్రి 8 గంటల నుంచి భజన కార్యక్రమాలు మంగళవారం వైకుంఠ ఏకాదశి ఉదయం 8:0 గంటల వరకు మయూరి ఆర్కెస్ట్రా వారిచే భక్తి రంజని కార్యక్రమం ఉదయం 8:0 నుంచి 10:30 వరకు అనంతరం భరతనాట కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనిఅన్నారు. తలారిశకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలి

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, మల్లికార్జున, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 467 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని అయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోషల్ ఫారెస్ట్రీ ఆధ్వర్యంలో మిషన్ హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది 10 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, నాటిన మొక్కలకు సంబంధించి ఏపీ ఫారెస్ట్రీ శాఖ అభివృద్ధి చేసిన మిషన్ హరితాంధ్రప్రదేశ్ యాప్ డాష్ బోర్డులో అప్లోడ్ చేయాలని, ఇప్పటివరకు 6లక్షల మొక్కలను అప్డేట్ చేయడం జరిగిందని డాష్ బోర్డులో కనిపిస్తోందని రెవెన్యూ, డ్వామా, తదితర శాఖల అధికారులు అందరూ పెండింగ్ ఉన్న అప్లోడ్ ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించద్దు

విశాలాంధ్ర-శింగనమల: మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించొద్దని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు తరిమెల రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పిపి పి పేరుతో ప్రైవేట్ పరం చేయాలనే తీసుకున్న నిర్ణయం ఉపసంహరించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్తులను డెవలప్మెంట్ చేయాల్సింది పోయి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. ఈ కార్యక్రమంలోలక్ష్మి రంగయ్య, సూరి, శ్రీరాములు, శ్రీనివాసులు, భాష, రామాంజినేయులు, బోయనాగముని, స్వరనాగప్ప, ఆదినారాయణ, శంకర్,ఆదిలక్ష్మి, రమాదేవి, రామాంజినమ్మ, సుంకమ్మ శ్రీదేవి, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల, కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే ఆశ్రమంలో పూర్వపు విద్యార్థులు సోమవారం అన్నదాన ఏర్పాటు చేశారు.యాడికి గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నందు 1970-75సంవత్సరపు పూర్వపు విద్యార్థుల గెట్ టుగెదర్ ప్రోగ్రాం అక్టోబర్ 26వ తేదీన ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ బ్యాచ్ కి చెందిన ఆరు మంది పూర్వ విద్యార్థులు కలిసి అగాపే వృద్ధాశ్రమంలో ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు వై.వెంకటేశ్వర్లు, సి.మహబూబ్బాషా, ఎల్. నల్లప్ప,జై. సత్యనారాయణ, బి. మంజుల, ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-శెట్టూరు: యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం మండల తాహసిల్దార్ ఈశ్వరమ్మ,ఎంపీపీ లక్ష్మీదేవి, ఎంపీడీవో జిలాన్ భాష, విద్యాశాఖ అధికారి శ్రీధర్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల,విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయుటలో యుటిఎఫ్ ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ కిష్టప్ప ఎంఈఓ 2 వాణి దేవి, డిప్యూటీ ఎంపీడీవోలు రఘురా మారావు సరితమ్మ కాంప్లెక్స్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, జిల్లా నాయకత్వం అబ్దుల్, ఓబులేష్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజన్న, అజయ్ మంజునాథ్, చిరంజీవి, మారెప్ప, విశ్వనాథ్ తిప్పేస్వామి,తదితరులు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి ఘన సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ ఎస్‌కే ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఏ.చంద్రశేఖర్ విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్ నందు అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో ఎంపిక కావడమే కాకుండా దక్షిణ భారతదేశానికి ఎంపికైన సందర్భంగా సోమవారం పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. గణిత విభాగంలో చంద్రశేఖర్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వారు ప్రశంసించారు.